


కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 7 సంచిక : 215
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
బుధవారం 3 జనవరి 2024

# వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్‌ల రెండో జాబితా విడుదల



**గుంటూరు,కలంకౌంటర్ :** వైఎస్సార్‌సీపీ నియోజకవర్గాల ఇంఛార్జిల రెండో జాబితాను విడుదల చేసింది. మొత్తం 27 మంది పేర్లతో కూడిన జాబితాను మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించారు. విస్తృత చర్చల తర్వాత పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ తుది జాబితాను రూపకల్పన చేయించినట్లు తెలుస్తోంది. మొత్తం 175కు 175 సీట్లు మనం గెలవాలి. ఆ ప్రయత్నం చేద్దాం. ఆ మే-రకు ఎక్కడైనా అభ్యర్థి బలహీనంగా ఉంటే, పార్టీ బలంగా ఉండడం కోసం మార్పులు, చేర్పులు అవసరమవుతాయి. అందుకు మీరంతా సహకరించండి. రాబోయే రోజుల్లో తగిన గుర్తింపు ఇస్తామని సీఎం వైఎస్ జగన్ పార్టీ శ్రేణులకు చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలో సామాజిక సమీకరణాలే లక్ష్యంగా జాబితా రూపకల్పన జరిగినట్లు స్పష్టమవుతోంది. తాజా జాబితాలో పలువురికి స్థానచలనం జరిగింది. అలాగే పలువురు ఎమ్మెల్యేల వారసులకు ఇన్‌ఛార్జిల పోస్టులు దక్కాయి. ఎంపీలకూ అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యతలు అప్పజెప్పారు. 1) అనంతపురం ఎంపీ - శ్రీ మాలగుండ్ల శంకరనారాయణ 2) హిందూపురం ఎంపీ - శ్రీమతి జోలదరాశి శాంత 3) అరకు ఎంపీ (ఎస్టీ) - శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి 4) రాజాం (ఎస్సీ)ా డా! తాలె రాజేష్ 5) అనకాపల్లి - శ్రీ మలసాల భరత్ కుమార్ 6) పాయకరా వుపేట (ఎస్సీ) - శ్రీ కంబాల జోగులు 7) రామచంద్రాపురం - శ్రీ పిల్లి సూర్యప్రకాష్ 8) పి.గన్నవరం (ఎస్సీ) - శ్రీ విప్పర్తి వేణుగోపాల్ 9) పిఠాపురం - శ్రీమతి వంగ గీత 10) జగ్గంపేట - శ్రీ తోట నరసింహం 11) ప్రత్తిపాడు - శ్రీ వరుపుల సు బ్బారావు. 12) రాజమండ్రి సిటీ - శ్రీ మార్గాని భరత్ 13) రాజమండ్రి రూరల్ - శ్రీ చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ 14) పోలవరం (ఎస్టీ) - శ్రీమతి తెల్లం రాజ్యలక్ష్మి 15) కదిరి బి ఎస్ మక్బుల్ అహ్మద్ 16) ఎర్రగొండపాలెం (ఎస్సీ) తాటిపర్తి చంద్రశేఖర్ 17) ఎమ్మిగనూరు మాచాని వెంకటేష్ 18) తిరుపతి భూమన అభినయ్ రెడ్డి 19) గుంటూరు ఈస్ట్ - శ్రీమతి షేక్ నూరి ఫాతిమా 20) మచిలీపట్నం - శ్రీ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) 21 చంద్రగిరి - శ్రీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి 22) పెనుకొండ - శ్రీమతి కె.వి. ఉషా శ్రీచరణ్ 23) కళ్యాణదుర్గం - శ్రీ తలారి రంగయ్య 24) అరకు (ఎస్టీ) - శ్రీమతి గొడ్డేటి మాధవి 25) పాడేరు (ఎస్టీ)ా శ్రీ మత్స్యరాస విశ్వేశ్వర రాజు 26) విజయవాడ సెంట్రల్ - శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు 27) విజయవాడ వెస్ట్ - శ్రీ షేక్ ఆసిఫ్

# విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడండి: సింగరేణి సీఎండీకి రేవంత్ రెడ్డి

- ప్రభుత్వ ఆదేశాలతో సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన బలరాం
- సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బలరాం
- బొగ్గు ఉత్పత్తితో పాటు సంక్షేమ కార్యక్రమాల్లోనూ సింగరేణిని ముందుంచుతానని హామీ



**తెలంగాణ, కలంకౌంటర్ :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరాంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బలరాం సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి.... విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని... సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా 1200 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్ర అవసరాల కోసం నిరంతరాయంగా అందిస్తామని బలరాం తెలిపారు. బొగ్గు ఉత్పత్తితో పాటు సంక్షేమ కార్యక్రమాలలోనూ సింగరేణి ముందుండేలా చూస్తానని చెప్పారు. ప్రభుత్వ సహకారంతో ఈ ఏడాది ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గును ఉత్పత్తి చేస్తామన్నారు.

**మెట్రో రైలు కొత్త ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ..** మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలపై డీపీఆర్, ట్రాఫిక్ స్టడీస్ త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో లైన్ పొడిగింపు, ప్రస్తుత పరిస్థితులపై అధికారులతో ముఖ్యమంత్రి మధ్యాహ్నం సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మెట్రో రైలు కొత్త మార్గాలకు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాయదుర్గం - విమానాశ్రయం మెట్రో ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న మార్గాలు... కొత్త ప్రణాళికల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటిలో ఎల్బీ నగర్ - హయత్ నగర్, మియాపూర్ - పటాన్ చెరు, రాయదుర్గం - ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఎంజీబీఎస్ - ఎయిర్ పోర్ట్ మార్గాలలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పాతబస్తీలో మెట్రో రైలు అంశంపై అక్కడి ప్రజాప్రతినిధులతో చర్చించాలని అధికారులకు సూచించారు. మతపరమైన, చారిత్రక కట్టడాలపై ప్రభావం పడకుండా రోడ్డు విస్తరణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కొత్తగూడెం ఎమ్మెల్యే ..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సచివాలయంలో సీపీఐ నేతలు మర్యాదపూ-ర్వకంగా కలిశారు. సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ, చాడ వెంకట్ రెడ్డి, ఇతర నేతలు ముఖ్యమంత్రిని కలిశారు. రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రజలకు మేలు చేసే ప్రతి పనిలో ప్రభుత్వానికి తమ వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని సీపీఐ నాయకులు తెలిపారు.

# షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం లాంఛనమే


- పార్టీ ముఖ్య నేతలతో షర్మిల భేటీ
- కాంగ్రెస్ లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనం
- పార్టీ విలీనంపై త్వరలో కీలక ప్రకటన?



**విజయవాడ ,కలంకౌంటర్ :** తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో మరో కీలక ఘట్టం నమోదు కాబోతోంది. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదాపు లాంఛనమే. ఆమె తన వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల వైసీపీ అధినాయకత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తన రాజకీయ ప్రస్థానం వైఎస్ షర్మిలతోనే అని ఇటీవల ప్రకటించారు. ఆమె కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం అంటూ జరిగితే, తాను కూడా ఆమె వెంట కాంగ్రెస్ లోకి వెళతానని వివరించారు. ఆర్కే వ్యాఖ్యలపై మీడియా షర్మిలను ప్రశ్నించింది. అందుకామె స్పందిస్తూ తన పట్ల, వైఎస్సార్ కుటుంబం పట్ల అభిమానం ప్రదర్శించినందుకు ఆర్కేకు ధన్యవాదాలు తెలిపారు. తన రాజకీయ భవిష్యత్తుపై రెండ్రోజుల్లో స్పష్టత ఇస్తానని షర్మిల తెలిపారు.

**పార్టీ ముఖ్య నేతలతో షర్మిల భేటీ :** వైఎస్సార్టీపీ ముఖ్యనేతలతో లోటస్ పాండ్ లో సమావేశమయ్యారు. ఈ సమావేశం ముగిసింది. తమ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తున్నట్టు ఆమె వారితో చెప్పినట్టు తెలిసింది. పార్టీ ముఖ్యనేతలతో వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల లోటస్‌పాండ్‌లోని పార్టీ కార్యాలయంలో అత్యవసర భేటీ నిర్వహించారు. పార్టీ విలీనం, భవిష్యత్ కార్యాచరణపై నేతలతో ఆమె చర్చించినట్లు తెలుస్తోంది. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. పార్టీ విలీనంపై ఆమె త్వరలో కీలక ప్రకటన చేసే అవకాశముంది. ఈ నేపథ్యంలోనే బుధవారం రాత్రి ఆమె ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. ఈ భేటీ అనంతరం షర్మిల ఇడుపులపాయకు బయలుదేరి వెళ్లారు. తండ్రి వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పిస్తారు. కుమారుడు రాజారెడ్డి వివాహం సందర్భంగా తండ్రి ఆశీర్వాదం కోసం ఆమె వెళ్లనున్నారు. నూతన వధూవరులు రాజారెడ్డి, ప్రియతో కలిసి షర్మిల ఇడుపులపాయకు చేరుకుంటారు.

**మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కేకు థాంక్స్ చెప్పిన షర్మిల :** వైతెపా అధ్యక్షురాలు షర్మిల పార్టీ ముఖ్య నేతలతో లోటస్‌పాండ్ కార్యాలయంలో భేటీ అయ్యారు. కాంగ్రెస్‌లో పార్టీ విలీనంపై నేతలతో చర్చించినట్లు సమాచారం. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో చేరికపై విలేకరుల ప్రశ్నకు సూటిగా ఆమె స్పందించలేదు. అన్ని అంశాలపై రెండు రోజుల్లో స్పష్టత ఇస్తానని వెల్లడించారు. ఇటీవల మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే షర్మిలతో కలిసి నడుస్తానని చెప్పిన విషయం తెలిసిందే. దీనిపై ప్రశ్నించగా ఆర్కేకు షర్మిల ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు భేటీ అనంతరం వైతెపా ప్రధాన కార్యదర్శి తూడి దేవేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. షర్మిల త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరతారని తెలిపారు. ఆమెకు ఏఐసీసీలో కీలక పదవి దక్కే అవకాశం ఉందని చెప్పారు. పార్టీ నేతలకూ కీలక పోస్టులు వస్తాయని షర్మిల హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.




# 5 నుంచి ప్రజల్లోకి చంద్రబాబు

- రా..కదలిరా అన్నపిలుపుతో జనంలోకి టీడీపీ
- 5నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ బహిరంగసభలు



**గుంటూరు,కలంకౌంటర్ :** ఈనెల 5 నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజల్లోకి వెళ్లనున్నారు. ప్రజా చైతన్యమే లక్ష్యంగా ఆయన పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. దానిలో భాగంగా 5వ తేదీన 'రా..కదలిరా' పేరుతో కొత్త కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లనున్నా రు. 5వ తేదీన ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో తొలి సభ జరగనుంది. 5 నుంచి 29 వరకు 22 పార్లమెంట్ నియోజక వర్గాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నారు. రోజుకి 2 పార్లమెంట్ నియోజక వర్గాల్లో జరిగే సభల్లో చంద్రబాబు పాల్గొంటారు. ప్రతిసభకు లక్షలాది ప్రజలు తరలివచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రజలు రావడానికి సిద్ధంగా ఉన్నారని, తమ నియోజకవర్గాల్లో సభలు పెట్టాలని పలువురు నేతలు కోరుతున్నా, సమయా భావం వల్ల కొన్నిప్రాంతాలకే పరిమితమయ్యాం. సభలకు తరలివచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయనున్నాం. 1982లో టీడీపీ ఆవిర్భవించక ముందు ఉన్న పరిస్థితుల కంటే దారుణమైన పరిస్థితులు నేడు రాష్ట్రంలో చూస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్ని చక్కదిద్దాలంటే, మరలా రాష్ట్రానికి కొత్త ఊపిరిరావాలంటే, చంద్రబాబునాయుడి నాయకత్వంతోనే సాధ్యమని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. కర్షకులు, కార్మికులు, మహిళలు, యువత, చిన్నారు లు, వృద్ధులు, శ్రామికులు ఇలా అందరూ ఆనందంగా బతకాలంటే అది చంద్రబాబు నాయకత్వం వల్లే సాధ్యమని నమ్ముతున్నారు. రాష్ట్రానికి స్వర్ణయుగం టీడీపీతోనే సాధ్యం. ఏపీ ఒక నూతన నవోదయం చూసేందుకు టీడీపీ-జనసేన పార్టీలు కలిసి ముందుకు సాగుతున్నాయి. రెండుపార్టీల కలయి కను, అవి నిర్వహించే కార్యక్రమాలను ప్రజలు అమితంగా ఆదరిస్తున్నారన్నారు.

**పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా భారీ బహిరంగ సభల వివరాలు :** 5న ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కనిగిరిలో, 6న : విజయవాడ పార్లమెంట్ పరిధిలోని తిరువూరు, నరసాపురం పార్లమెంట్ పరిధిలోని ఆచంట. 9న తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వెంకటగిరి, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఆళ్లగడ్డ, 10 న విజయనగరం పార్లమెంట్ పరిధిలోని బొబ్బిలిలో, కాకినాడ పార్లమెంట్ పరిధిలోని తుని, 18న తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు వర్ధంతిని మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని గుడివాడలో భారీస్థాయిలో సభ నిర్వహించనున్నారు. 19న చిత్తూరు పార్లెమంట్ పరిధిలోని జీడీ నెల్లూరు, కడప పార్లమెంట్ పరిధిలోని కమలాపురం, 20న అరకు పార్లమెంట్ పరిధిలోని అరకులో, అమలాపురం పార్లమెంట్ పరిధిలోని మండపేట, 24న రాజంపేట పార్లమెంట్ పరిధిలోని పీలేరు, అనంతపురం పార్లమెంట్ పరిధిలోని ఉవరకొండ, 25న నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని కొవ్వూరు, కర్నూలు పార్లమెంట్ పరిదిలోని పత్తికొండ అసెంబ్లీలో, 27న రాజ మహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని గోపాలపురం, గుంటూరు పార్లమెంట్ లోని పొన్నూరు అసెంబ్లీలో, 28న అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని మాడుగుల, శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోని టెక్కలిలో, 29న ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ఉంగుటూరు, బాపట్ల పార్లమెంట్ చీరాల నియోజకవర్గంలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నారు. టీడీపీ %--% జనసేన కలిసే సభల్ని నిర్వహిస్తున్నాయి. చంద్రబాబుతో పాటు, పవన్ కల్యాణ్ కూడా కొన్ని సభలకు హాజరవుతారు. టీడీపీ చేపట్టబోయే కార్యక్రమాలు, చంద్రబాబునాయుడి సభలకు భారీగా తరలి వచ్చి వాటిని విజయవంతం చేయాలని ప్రజల్ని కోరారు.

**టీడీపీలో చేరికలకు సంబంధించి రెండు కమిటీలు :** తెలుగు దేశంలో చేరడానికి చాలామంది అధికారపార్టీ నేతలు సిద్ధంగా ఉన్నారు. కానీ తామే ఆచితూచి వ్యవహరిస్తున్నాం. పార్టీలో చేరికలకు సంబంధించి రెండు కమిటీలు వేశాం. కమిటీల అభిప్రాయాలు, అధినాయకుడి నిర్ణయమే అంతిమం. పార్టీ నేతలతో సంప్రదించాకే కొత్తవారి చేరికపై స్పష్టమైన నిర్ణయానికి వస్తాం. ఒక వారంలో తెలుగుదేశంలో చేరేఇతర పార్టీలనేతలపై ఒక స్పష్టత వస్తుంది.సొంత పార్టీ నాయకులకే ఈ ముఖ్య మంత్రిపై విశ్వాసం లేదు. ఈ రోజో, రేపో తనపార్టీ అభ్యర్థుల జాబితా విడుదల చేస్తున్నానన్నాడు.. మరలా పిల్లిలా వెనకడుగు వేశాడు. ప్రసారమాధ్యమాల్లో వచ్చిన కథనాలకు భయపడినట్టున్నాడన్నారు.

**టీ.ఎన్.టీ.యూ.సీ బస్సుయాత్ర :** టీ.ఎన్.టీ.యూ.సీ విభాగం తర్వలోనే బస్సుయాత్ర చేపట్టనుంది. దానికి సంబంధించిన పోస్టర్ ను ఇప్పుడు ఆవిష్కరిస్తున్నాం. టీ.ఎన్.టీ.యూ.సీ నేతలు అన్నిరంగాల కార్మికులతో మాట్లాడి, టీడీపీ ప్రభుత్వంలో కార్మికులకు జరిగిన మేలు..ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి చేసిన మోసాల్ని వివరిస్తారని అచ్చెన్నాయుడు తెలిపారు

# తల్లితండ్రులను కడ వరకు చూడండి - మామిడి మురళి కృష్ణ






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జన్మనిచ్చిన తల్లితండ్రులను వారి మనసు కష్టపెట్టకుండా తుది శ్వాస వరకు కంటికి రెప్పలా చూడాలని కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఛైర్మన్ మామిడీ మురళి కృష్ణ అన్నారు .మంగళవారంలంకిశెట్టి ఫ్రెండ్స్ అద్వర్యంలో రాజుపేట ఆనంద ఆశ్రమ వృద్ధాశ్రమం లోన్యూయర్ పురస్కరించుకొని కేక్ కటింగ్ మరియు అన్నదానం నిర్వహించారు .నేటితరం డబ్బు మోజులో పడి..తల్లితండ్రులను మరచిపోతున్నారని అది అత్యంత భాధాకరమని మామిడి మురళి అన్నారు ..వృద్ధాశ్రమాలు లేని సమాజాన్ని మనం స్వాగతించాలని ఆయన అన్నారు. లీగల్ సెల్ కన్వినర్ అడ్వొకేట్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నం లోసీనియర్ సిటిజన్ ల కొసం తన తల్లి కోరికమేరకు రాజుపేట లో ప్రముఖ యోగ గురువు ఘంటసాల గుర్నాధ బాబు తన కుటుంబ సభ్యులతో కలసి తన సొంత నిధులతో ఆనంద ఆశ్రమం నిర్వహించటం అభినందనియం అన్నారు ..ప్రతి మనిషికి తల్లితండ్రుల దీవెనలు ఉండాలని వారి జీవితా చరమ దశలో ఏ విధమైన బాధలు లేకుండా చూడవలసిన భాద్యత పిల్లలపై ఉందన్నారు . బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ చింతక్రింద రవి మాట్లాడుతూవృధాశ్రమాల నిర్వహణ కోసం తను వ్యక్తిగతం, బ్యాంకు పరం గాను ఆర్థిక సహాయం అందిస్తామని తెలియచేసారు .వృద్ధాశ్రమాలు సమాజ ఎదుగుదలకు అవరోధాలని అన్నారు.

# భోగరాజు పట్టాభి స్మారక భవన నిర్మాణానికి అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

● కేంద్రమంత్రి పర్షోత్తమ్ రూపాల కువిజ్ఞప్తి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం విచ్చేసిన కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలా కు మంగళవారం డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ సభ్యులు మచిలీపట్నంలో పట్టాభి స్మారక భవనానికి గత రెండు సంవత్సరాల నుండి జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ అధ్యక్షుడు, సోడిశెట్టి బాలాజీ రావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్, డాక్టర్ బోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ జాయింట్ సెక్రెటరీ, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ కమిటీ సభ్యులు, పుప్పాల ప్రసాద్, మాదివాడ వెంకట నరసింహారావు, వేమూరి రామకృష్ణారావు,పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, వింజమూరు శివరాం, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో అంగన్వాడీ లు నిరసన





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ నందు గత 22 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడి వర్కర్లు ఈరోజు కూడా తమ సమ్మెను కొనసాగించారు. ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఎన్ని రకాలుగా విజ్ఞప్తి చేసినా తమకు తగ్గిన న్యాయం చేయట్లేదు అని ఇక మాకు చావే శరణ్యమని అందరూ ఉరితీత కార్యక్రమాన్ని బహిరంగంగా ప్రదర్శించారు. ఇకముందు కూడా ప్రభుత్వం పట్టించుకోనట్లయితే తాము నిజంగా ఉరి చేసుకుని చావటం మేలని అంగన్వాడీ వర్కర్లు ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# టెన్త్,ఇంటర్ పబ్లిక్ పరీక్షలు అత్మవిశ్వాసం తో వ్రాయండి

● ఐ.ఏ.ఎస్.అకాడమి డైరెక్టర్ దిట్టకవి దిశ నిర్దేశం






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** పబ్లిక్ పరీక్షలును అత్మవిశ్వాసం తొ ప్రణాళిక బద్దంగా సిద్ధమై వ్రాసి విజయం సాధించవచ్చు అని ఐ.ఎ.యస్. అకాడమి డైరెక్టర్ ప్రముఖ విద్యవేత దిట్టకవి వేంకటేశ్వరరావు ఆన్నారు. మానవత స్వచ్ఛంధ సంస్థ అధ్వర్యంలో మచిలిపట్నం లేడీయంప్తుల్ ప్రభుత్వా బాలికలు హైస్కూల్ మరియు కాలేజి ఇంటర్ బాలికలుకి మంగళవారం దీసానిర్ధేశం చేసారు. పతి విద్యార్థి పరీక్ష సమయంలో సమయ పాలన పాటించాలని ,వేకువ జామునే నిద్ర లేవాలి అని ,మితమైన పౌష్టిక ఆహారం తీసుకొని , జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలి అని అన్నారు. గురువు ని నమ్ముకున్న విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు వెళ్తారు అని అన్నారు. లేడీ యంప్తల్. వంటి ప్రభుత్వ కళాశాలలో మంచి అర్హత కలిగిన ఉపాద్యాయులు , అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారు అని అన్నారు. ప్రతి విద్యార్థి లో అతివిస్వసం ఉండకూడదు అని ఆత్మవిశ్వాసం ఉండాలి అని అన్నారు. ఏకాగ్రత తోచదివిన చదువులు మంచి మార్కులు కి పున్నది అని అన్నారు. ప్రతి విద్యార్థికి టెన్త్ ,ఇంటర్ లో జీవితం లో టర్నింగ్ పాయింట్ అని ఏ విధం అయిన భయం ఆందోళన లేకుండా పరీక్షలు హాజరు కావాలి అని అన్నారు .కళాశాల ప్రిన్సిపల్ ఐనంపుడి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దేశ విదేశాలలో లక్షలాదిమంది విద్యాదానం చేసిన విద్య దత్త దిట్టకవి వెంకటేశ్వర రావు ద్వారా తమ కళాశాల లో కార్యక్రమం జరగటం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. సంస్థఅశాయలను మానవతా సంస్థ అధ్యక్షుడు సాయి ప్రసాద్ తెలిపారు. మానవతా సంస్థ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సలహాదారులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ. సంస్థ పూర్వ అధ్యక్షులు ఉల్లి రంగారావు జిల్లా మాజీ ప్రభుత్వ న్యాయవాది అజ్మతి ఉన్నిస బేగం , లేడీ యాంప్తుల్. హైస్కూల్ హెచ్.ఎం , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం దిట్టకవి వెంకటేశ్వర రావును మానవతా సంస్థ తరుపున లంకిశెట్టి బాలాజీ సన్మానించి మెమెంటో అందజేశారు.

# గుడివాడ మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో ఫేజ్ వైద్య శిబిరాలు

● బొమ్ములూరు గ్రామంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ గద్దే పుష్పరాణి....



**గుడివాడ రూరల్,కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష రెండో ఫేజ్ వైద్య శిబిరాలు గుడివాడ మండలంలో మంగళవారం ప్రారంభం అయ్యాయి. వైద్య అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మండలంలోని బొమ్ములూరు గ్రామంలో ఎంపీపీ గద్దె పుష్పరాణి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి జగన్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, మొదటి విడత వైద్య శిబిరాలు విజయవంతంగా జరిగాయని ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీపీ గద్దె పుష్పరాణి అన్నారు. నేటి నుండి మండలంలోని గ్రామాల వారిగా జరిగే జగనన్న సురక్ష వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్ అన్నారు. అనంతరం వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి, అధికారులు ప్రజాప్రతినిధులు ఔషధాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోళ్ల రామకృష్ణ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, ఎండిఓ వెంకటరమణ,మండల వైఎస్ఆర్సీపీ నాయకులు బాబూరావు , జుమాల కోటయ్య ,ప్రభుత్వ వైద్యులు, ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముల వారి శోభాయాత్ర





**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** కారంపూడి పట్టణం లో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు వారి పిలుపుమేరకు జనవరి 22న శ్రీరామ జన్మభూమి భవ్య మందిరం లో రాముల వారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం అర్చకులు కొమందూరి సత్యనారాయణ ప్రసాదాచార్యులు పూజా కార్యక్రమం నిర్వహించి కారంపూడి పట్టణంలో మండలంలోని ప్రతి గ్రామం నుంచి రామ భక్తజనులు భజన మండలి సభ్యులు మహిళా భక్తులు యువజనులు అందరూ పాల్గొని జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదంతో కారంపూడి గ్రామపురవీధులలో అయోధ్య శ్రీరాముల వారి చిత్రపటం తో శోభాయాత్ర నిర్వహించడం జరిగినది మండలంలోని ప్రతి గ్రామం నుంచి వచ్చిన భక్తజన బృందంనకు ఉమ్మడి గుంటూరు జిల్లాల రెవిన్యూ డివిజన్ ఆర్ఎస్ఎస్ కార్యదర్శి జిగురు. ప్రతాప సింహా శాస్త్రి, పల్నాడు ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముక్ ఎల్ .పుల్లారావు, గురజాల ఆర్ఎస్ఎస్ కండ కార్యదర్శి అనంత. నరసింహారావు చేతుల మీదుగా అయోధ్య శ్రీరామ జన్మభూమి అక్షితలు అందజేసారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ మండల శాఖ అధ్యక్షులు చిట్టిపోలు నరసింహారావు, పరిషత్ సభ్యులు కజం ఆంజనేయులు, శెట్టి హనుమంతరావు, భవిరిశెట్టి రామారావు, వెచ్చ వాసు, కొత్త నరసింహారావు, మద్దు హనుమంతరావు, గణితీ అమరయ్య, కొత్తమాసు బ్రహ్మేశ్వర రావు, గుండా సుబ్బారావు, కొత్త మాసు రామ్మోహన్రావు, వాసవి మహిళా కమిటీ భవనారి అనంతలక్ష్మి, సభ్యులు వాసవి సేవాదళ్ మహిళా కమిటీ గుండా నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు సమ్మె లో భాగంగా దున్నపోతుకు వినతి పత్రం..



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** సిఐటి యూ సారధ్యంలోఅంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరింది. సమ్మె లో భాగంగా బంటుమిల్లి బస్టాండ్ సెంటర్లో నిరసన తెలియజేస్తూ అంగన్వాడీలు బంటుమిల్లి పురవీధుల గుండా జానకిరాంపురం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జానకిరాంపురంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడాన్ని నిరసిస్తూ దున్నపోతుకు అంగన్వాడీలు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై నరసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొండిగా వ్యవహరస్తోందని, 22 రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకునే పరిస్థితి లేదని దున్నపోతు మీద వర్షం కురిసింది అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజా సంఘాల ఐక్యం చేసి సమ్మెను ఉధృతం చేస్తావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శ్రీనివాసరావు రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు రైతు సంఘం మండల కార్యదర్శి లంక దాసుల అజయ్ ఘో, శ్రామిక మహిళ కన్వీనర్ ధనశ్రీ, మహిళా సంఘం మండల కార్యదర్శి మాజేటి పద్మ మరియు కృత్తివెన్ను, బంటుమిల్లి ,పెడన మండలాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# వైసీపీ లో చేరిన మాజీ ఎంపీ



**తాడేపల్లి,కలంకౌంటర్ :** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన మాజీ ఎంపీ జే. శాంత వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన జే. శాంత 2009 లో లోక్‌సభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

# సంక్రాంతికి 32 స్పెషల్ ట్రైన్స్

**సికింద్రాబాద్,కలంకౌంటర్ :** సంక్రాంతికి ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దక్షిణ మధ్య రైల్వే 32 ప్రత్యేక రైళ్లను నడపనుంది. సొంత ఊళ్లకు వెళ్లే వారి సౌకర్యార్థం పలు మార్గాల్లో ఈ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. సికింద్రాబాద్–బ్రహ్మపుర్ బ్రహ్మపుర్–వికారాబాద్, విశాఖపట్నం–కర్నూలు సిటీ, శ్రీకాకుళం–వికారాబాద్, సికింద్రాబాద్– తిరుపతి, సికింద్రాబాద్–కాకినాడ టౌన్, సికింద్రాబాద్–నర్సాపూర్ రూట్లలో ఈ రైళ్లు నడవనున్నాయి. జనవరి 7వ తేదీ నుంచి జనవరి 27 మధ్య వివిధ తేదీల్లో ఈ రైళ్లు రాకపోకలు కొనసాగించనున్నాయి.

# విశ్రాంత ఉద్యోగులు సేవాకార్యక్రమాలు చేపట్టాలి

● ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ చందు సాంబశివరావు




**గుంటూరు, కలంకౌంటర్ :** సమాజంలో విశ్రాంత అధికారులు, ఉద్యోగులు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ చందు సాంబశివరావు సూచించారు. అక్షరాస్యత, ఉపాధి సౌకర్యాలను మెరుగు పరచటానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బృందావన్ గార్డెన్స్ సత్య ఇన్వెస్టిగేషన్, సెక్యూరిటీ సర్వీసెస్ కార్యాలయంలో మంగళవారం విశ్రాంత ఏఎస్పీ కాళహస్తి సత్యన్నారాయణ 73వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త చందు సాంబశివరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కాళహస్తి సత్యన్నారాయణ విద్య, ఉపాధి రంగాల్లో చేస్తున్న సేవలను కొనియాడారు. తమ సంస్థల ద్వారా 1,200 మందికి ఉపాధి కల్పించి ఆదర్శంగా నిలిచినట్లు అభినందించారు. సత్యనారాయణ సేవలను కొనియాడుతూ జనచైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ వి లక్ష్మణరెడ్డి, విశ్రాంత పోలీసు అధికారుల సంఘం నేతలు మాణిక్యాలరావు, డాక్టర్ కెవి నారాయణ, నారా కృష్ణప్రసాద్, బివి సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జివి రాఘవయ్య, డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు, కాటన్ అసోసియేషన్ కార్యదర్శి కొర్రపాటి రామారావు, గుంటుపల్లి కోటేశ్వరరావు, నన్నపనేని సుబ్బయ్య, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, విశ్రాంత లెక్చరర్ రాయుడు తదితరులు సత్యన్నారాయణ సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

# ఎమ్మెల్యే మహిధర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన రావులకొల్లు బ్రహ్మానందం



**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీ జనార్ధన స్వామి ఆలయ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం శాసనసభ్యులు మహిధర్ రెడ్డికి పుష్పగుచ్చాన్ని అందజేసి ధన్యవాదాలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనని వైయస్సార్సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, శాసనసభ్యులు మహీధర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోవు ఎన్నికల్లో పట్టణంలో వైయస్సార్సీపీ కి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పార్టీ గెలుపునకు కృషి చేస్తానని బ్రహ్మానందంతెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు ముప్పవరపు కిషోర్, పాశం కొండయ్య, మహబూబ్ బాషా, చనుమాలు కోటేశ్వరరావు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిని నెం.1గా చేద్దాం...కలసిరండి!

● అన్నివర్గాల సహకారంతోనే అది సాధ్యం ● తటస్థ ప్రముఖులతో కొనసాగుతున్న భేటీలు



**మంగళగిరి,కలంకౌంటర్ :** మంగళగిరిని రాష్ట్రస్థాయిలో నెం.1గా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని, అందరూ తమవంతు సహకారం అందిస్తేనే అది సాధ్యమవుతుందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఉండవల్లికి చెందిన కాపు సామాజికవర్గ ప్రముఖులు శింగంశెట్టి వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వెంకటేశ్వర ఫైనాన్స్, సీఫుడ్స్, రెస్టారెంట్ వంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉండవల్లి పట్టణ వాసులకు సుపరిచితులుగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అన్నిసామాజికవర్గాల వారికి చెందినదని, సమాజంలో అందరూ ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతోనే అన్న ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాపు కార్పొరేషన్ ద్వారా రూ.3వేల కోట్లు ఖర్చుచేయడంతోపాటు కాపు భవనాలకు నిధులు, విదేశీ విద్య అమలు చేశారని తెలిపారు. అదేవిధంగా కాపులకు 5శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. కాపుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు.

# మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రామ సత్యనారాయణ పర్యటన






**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామసత్యాన్నారాయణ రాష్ట్ర పర్యటన లో బాగాం గా ఎన్ టీ ఆర్ జిల్లా అరవైశ్య సంఘం అధ్యక్షుని ఎన్నకొనే విదంగా ఎలక్షన్ ఇంచార్జి గా జిల్లా మాజీ అధ్యక్షులు నరేంద్ర కి నియామక పత్రం అందచేశారు. తదుపరి మాజీ శాసన సభ్యులు శ్రీరాం తాతయ్య ని మర్యాద పూర్వకంగా కలసి వారిని మహాసభ అభివృద్ధి కి తగిన సహాయ సహాకారాలు అందించమని కోరారు. ఈ కార్య క్రమం లో రాష్ట్ర, జిల్లా, మండలఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా తో కలిసి పాల్గొన్న దేవకి



కనిగిరి,**కలంకౌంటర్ :** వృద్ధాప్య పెన్షన్ ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 3000కు పెంచిన సందర్భంగా కనిగిరి పట్టణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమాన్ని శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా తో కలసి రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ నాయకులు,వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొని ఎమ్మెల్యే తో కలసి అవ్వ తాతలకు ?3,000 పింఛన్ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాను చెప్పిన మాట ప్రకారం అవ్వ తాతలకు మూడు వేల రూపాయలకు పెంచారని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వ తాతల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అర్హులై ఉండి ఎవరైనా పెన్షన్ రాకుండా ఉండే వారికోసం ఆరు నెలలకు ఒకసారి పెన్షన్ను అప్లై చేసుకునే అవకాశం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పించారని అన్నారు. ఇవే కాకుండా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, రంగనాయకుల రెడ్డి, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# నిందితులను అదుపులోకి తీసుకొని శిక్షించాలి -దోవా గోవర్ధన్...



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి పోలీస్ స్టేషన్ను మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ , రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి ల ఆధ్వర్యంలో పెదప్రోలు పంచాయతీ శివారు చైతన్య నగర్ కు చెందిన దళితులు సోమవారం రాత్రి ఆందోళనకు దిగారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న గ్రామస్తులపై దాడికి పాల్పడిన వాలంటీర్ సుధాకర్ ,కొల్లూరు గోపి అతని అనుచరులపై కేసు నమోదు చేసి వెంటనే అదుపులోకి తీసుకోవాలంటూ వారు ఎస్ఐ వైవివి సత్యనారాయణ ను కోరారు. కేసర్ నమోదు చేసి దాడికి పాల్పడిన వ్యక్తులను అదుపులోనికి తీసుకొని పక్షంలో స్టేషన్ ఎదుట బైఠాయించి ఆందోళన సైతం చేపడతామంటూ ఎస్సై కు చెప్పడంతో వీలైనంత త్వరగా అదుపులోకి తీసుకుంటామని ఎస్సై హామీ ఇచ్చారు. ఈ విషయంపై మోపిదేవి పోలీసులు మాట్లాడుతూ పెదప్రోలు గ్రామపంచాయతీ శివారు చైతన్య నగర్ లో 31వ తేదీ రాత్రి జరిగిన ఘర్షణలో కొంతమంది వ్యక్తులు కర్రలతో కొట్టి, చంపుతామని బెదిరించారని ముక్కు శ్రీరాణి ఫిర్యాదు చేసినట్లు మోపిదేవి పోలీసులు తెలిపారు. చైతన్య నగర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన గొడవలో శ్రీరానీ భర్త ఏడుకొండలు, శ్రీరాణిని కర్రలతో కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. 3 గురు నిందితులని అదుపులోకి తీసుకున్నామని, విచారణ జరుగుతుందని తెలిపారు.

# అవ్వ , తాతల పెన్షన్ తొలగించిన ఘనత జగన్ ప్రభుత్వానిదే

**● తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ●ఏకకాలంలో పెన్షన్ 10 రెట్లు పెంచిన ఘనత చంద్రబాబుది.....**



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి 2019 సంవత్సరంలో ముఖ్యమంత్రి అయిన తర్వాత వృద్ధులు , వితంతువులు , చర్మకారులు , కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు విడతల వారీగా 1000 రూపాయలు పెన్షన్ పెంచడానికి 5 సంవత్సరాల కాలపరిమితి పట్టిందని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. 2014 సంవత్సరంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యే సమయానికి వృద్ధులు , వితంతువులకు 200 రూపాయలు ఉన్న పెన్షన్ ఏకకాలంలో 2000 వేల రూపాయలు , వికలాంగులకు 3000 రూపాయలు పెంచడమే కాకుండా నూతనంగా డప్పు కళాకారులు , చర్మకారులు , ఒంటరి మహిళలు మరియు కల్లుగీత కార్మికులకు పెన్షన్ ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదేనని మోషే మీడియాకు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చారని మోషే గుర్తుచేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందనే నిబంధనలతో అవ్వ , తాతలకు పెన్షన్ కట్ చేసి రోడ్డున పడేశారని మోషే ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 5సంవత్సరాలు అవ్వ , తాతలు, ఒంటరి మహిళల పెన్షన్ పెంపు విషయాన్ని పట్టించుకోకుండా తీరా అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడేసరికి అవ్వ , తాతలు, ఒంటరి మహిళలు గుర్తుకొచ్చారా అని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై మోషే మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పన్నినా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమిని ఎవరూ ఆపలేరన్నారు.

# అవ్వ తాతల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి - ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

**●పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**




**కందుకూరు,కలంకౌంటర్ :** అవ్వ తాతల గుండెల్లో సుస్థిర స్థానం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పరచుకున్నారని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయము ఆవరణలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి అవ్వ తాతలు ధన్యవాదాలు చెప్పే కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిదర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక పింఛన్లకు 23 వేల కోట్లు సంవత్సరానికి ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి అన్నారు. వైయస్సార్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వేలాదిమంది సామాజిక పింఛన్ లబ్ధిదారుల సమక్షంలో జరిగింది. సమాజంలోని వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి కాహర్నిశలు పని చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పింఛన్ల పెంపు వల్ల జగన్మోహన్ రెడ్డి సామాన్యుల గుండెల్లో గుడికట్టుకుని ఉన్నారన్నారు. వయోవృద్ధులను మానవతా దృక్పథంతో ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో 60. లక్షల పై చిలుకు సామాజిక పింఛన్దారులు పింఛన్ తీసుకుంటున్నారని, ఇది గత ప్రభుత్వంతో పోలిస్తే రెండు రెట్లు అధికమని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి, సబ్ కలెక్టర్ విద్యాధరి చేతులు మీదుగా 3000 రూపాయల ఫించన్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ విద్యాధరి, ఎంపీడీవో విజయ్ శేఖర్, ఏడిఏ అనసూయ ,ఏవో. రాము జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ విద్యాధరి



**కందుకూరు,కలంకౌంటర్ :** మండల పరిధిలోని పాలూరు దొండపాడు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష - 2 కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ జి. విద్యాధరి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యక్రమము ను జాగ్రత్తగా చేపట్టాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమము గురించి సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

### 9, 10 తేదీల్లో రాష్ట్రానికి సీఈసీ బృందం

**అమరావతి,కలంకౌంటర్ :** సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు మరోమారు ఏపీ అధికారులతో సమావేశం కానున్నారు. ఇందులో భాగంగా నెల ఈనెల 9, 10 తేదీల్లో సీఈసీ బృందం రాష్ట్రానికి రానుంది. సీఈసీ రాజీవ్ కుమార్ నేతృత్వంలో ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్రపాండే, అరుణ్ గోయెల్ కూడా రాష్ట్రానికి వచ్చే అవకాశముంది. ఏపీ సీఎస్, డీజీపీ సహా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఈ బృందం సమావేశం కానుంది. 2024 ఓటర్ల జాబితా రూపకల్పన, ఓటర్ల జాబితాలో మార్పులు, అవకతవకల అంశం, ఈవీఎంల ఫస్ట్‌లెవల్ చెక్‌పై మరోమారు సమీక్షించనున్నారు.

# ఎమ్మెల్యే మహీధర్ రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**కందుకూరు,కలంకౌంటర్ :** శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి కి కందుకూరు మండల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో కందుకూరు నియోజకవర్గం లోని ప్రజల్లో నెలకొన్న భయాందోళన తొలగించేందుకు క్వారంటైన్ సెంటర్లు ఏర్పాటు చేసి, మెరుగైన వైద్యం అందించడంతోపాటు మనోధైర్యం నింపారని తెలిపారు. అంతేకాకుండా కరోనా సమయంలో గ్రామాలలో పారిశుధ్యం లోపించకుండా ఉండాలని సరైన టైంలో బ్లీచింగ్ అందించి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు సహకరించారని చెప్పారు. గ్రామాలలో సైడ్ కాలవలు, రోడ్లు, నూతన భవనాలు, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలకు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించారని వివరించారు. ఈ కార్యక్రమంలో విక్కిరాలపేట సర్పంచ్ ప్రతినిధి వైసీపీ మండల అధ్యక్షులు గంగవరపు వెంకటరావు, కొండికందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, వలేటివారిపాలెం జడ్పిటిసి ప్రతినిధి ఇంటూరి హరిబాబు, బక్కమంతుల ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

# చదలవాడ హేమంత్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ సెకండియర్ చదువుచున్న చదలవాడ హేమంత్ ఉమ్మడి ప్రకాశం జిల్లా భాస్కర్ బాల్ జట్టుకి ఎంపిక కాబడి చిత్తూరు జిల్లా మదనపల్లి లో జరిగిన రాష్ట్రస్థాయి 67వ స్కూల్ గేమ్స్ అండర్ 19 బాస్కెట్బాల్ రాష్ట్ర చాంపియన్షిప్ లో పాల్గొని ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ జెట్టుకి ఎంపిక కాబడి పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలలో జరుగు 67వ జాతీయస్థాయి భాస్కర్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు 5/1/2024 నుండి12/1/2024 వరకు జరుగు పోటీలలో పాల్గొనుటకు పోవుచున్న చదలవాడ హేమంత్ ని స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనపరిచి ఆంధ్ర రాష్ట్రానికి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని శాసనసభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యాయామ అధ్యాపకులు తొట్టెంపూడి సుబ్బారావు,హేమంత్ తల్లి కామాక్షి నాయుడు పాల్గొన్నారు.



**అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి సూపర్ స్టార్ రజనీకాంత్‌కు ఆహ్వానం అందించిన ఆలయ కమిటీ సభ్యులు..**

–విజయవాడ, కలంకౌంటర్ :

# అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** జీతాలు పెంచాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని, ఉలవపాడులో అంగన్వాడీల సమ్మె కొనసాగుతూనే ఉంది. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం శిబిరానికి వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లోనూ.. చంద్రబాబునాయుడు అంగన్వాడీలకు రెండుసార్లు జీతాలు పెంచారని గుర్తు చేశారు. కానీ అనేక ఆశలు చూపి, వారి చేత ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక లక్షలాది అక్క చెల్లెమ్మలను మోసం చేశారని విమర్శించారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్యక్రమం జరగగా, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ లు బెల్లం కృష్ణమోహన్, పోలుబోయిన శ్రీనివాసులు, సుదర్శి శ్రీనివాసులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మద్దూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న హెూంమంత్రి తానేటి వనిత

**కొవ్వూరు, కలంకౌంటర్ :** కొవ్వూరు రూరల్ మండలం మద్దూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ, జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమాలకు రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంగళవారం ముందుగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు డైనింగ్ హాల్, సైకిల్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్ లను పంపిణీ చేశారు. జడ్పీ హైస్కూల్ ఆవరణలో మహాత్మా గాంధీ, మదర్ థెరిస్సా, సరస్వతి దేవి విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాడ్ బర్రీ వారి మొండెలెజ్ ఇంటర్నేషనల్ ఇండియా ఫుడ్ లిమిటెడ్ మేనేజర్ రాజేష్ రామచంద్ర ను హెూంమంత్రి గ్రామస్తులతో కలిసి సత్కరించారు. అనంతరం స్థానిక ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తర్వాత మద్దూరు సాయిబాబా కాలనీలో 30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హెూంమంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. పిల్లల భవష్యత్ కోసం ఆలోచించి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్ర్యమాలను అమలు చేస్తున్నామన్నారు. గ్రామంలో రాజరాజేశ్వరీ మల్లేశ్వర స్వామి ఆలయంలో హెూం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ముఖ మండపం పునర్నిర్మాణం పనులను ఆమె పరిశీలించారు.

# శంకుస్థాపన



**విజయవాడ,కలంకౌంటర్ :** స్థానిక విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోగల 44, 45వ డివిజన్ సితార సెంటర్ సొరంగం నందు కోండ ప్రాంతంలో కొండ చరియలు విరిగి పడకుండా ఐరన్ కంచె ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి , మైలవరపు దుర్గారావు , 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య , మైలవరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు


మా కష్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
ముంతాజ్ టీ స్టాల్
కొత్త మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా
టీ టైమ్ సెంటర్
ప్రొ॥ నాగూర్ మీరా
గుడివాడ



మా మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, రజక సోదరులకు
బొమ్ములూరు ప్రజలకు
నూతన సంవత్సర
2024
మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
కోలవెన్ను బుల్లి సత్యనారాయణ
అధ్యక్షులు
రజక జన యువజన సేవాసమితి
బొమ్ములూరు, గుడివాడ
మండలం, కృష్ణా జిల్లా.



నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
దొండపాడు
గ్రామ సచివాలయము
గద్దె పుష్పారాణి
యం పీ పి
శ్రీమతి చోరగుడి సురేఖ
సర్పంచ్
శ్రీమతి ఎన్.ఎస్. స్నేహలత
కార్యదర్శి
గుడివాడ శ్రీను
వైస్ ప్రెసిడెంట్



మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
శ్రీశైల మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో.....
వినయ్ ఫ్రూట్ జ్యూస్
మా ప్రత్యేకతలు : ఖర్జూర మిల్క్, అవొకాడొ,
కాజు బనాన, గుమ్మడి కాయ జ్యూస్, వెజిటేబుల్ జ్యూస్
ఫంక్షన్లకు ఆర్డరుపై సప్లయి
చేయబడును
ప్రొ॥ శొంఠి వినయ్
సెల్ : 81060 39143
9989391143
కొత్త మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, గుడివాడ



మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
కొనిజేటి వారి షాపు
SINCE 1997
వెంకటేశ్వర ప్లైవుడ్ సెంటర్
కొనిజేటి తిరుమలేశ్వర రావు
షాపు నెం : 36,37. N.T.R స్టేడియం, గుడివాడ.
ఫోన్ నెం : 08674 - 220667
సెల్ నెం : 9246210667
tirumala.konijeti@gmail.com
ప్లైవుడ్, సన్‌గ్లాస్, హార్డ్‌వేర్, అల్యూమినియం బీడింగ్స్


Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com